పంటలను పరిశీలించిన డీఏవో

వరిపంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

వేంసూరు, జూలై 4: మండలంలోని కుంచపర్తి, అడసర్లపాడు, కందుకూరు, మర్లపాడు గ్రామాల్లో జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల గురువారం పర్యటించారు. కుంచపర్తిలో కరివేద పద్ధతిలో సాగు చేసిన వరి పొలాలను పరిశీలించి రైతులకు కలుపు, చీడపీడల యాజమాన్య పద్ధతులను వివరించారు. మర్లపాడు గ్రామంలో జీలుగులు వేసి దున్ని వరినాట్లు వేసే రైతులకు సూచనలు చేశారు. పచ్చిరొట్ట సాగు చేసే రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని, తద్వారా చీడపీడలను అరికట్టాలని, వరిగట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఎరువుల షాపులను తనిఖీ చేసి ఎరువులను ఎంఆర్‌పీ ధరలకే అమ్మాలని, రైతులకు రశీదులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామ్మోహన్, ఏఈవోలు రమ, అనూష, అక్షర, రైతులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

ఖమ్మంలో ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

మధిర : బంద్ నిర్వహిస్తున్న నాయకులు

నీట్ పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు జడ్జీతో సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని, ఎన్‌టీఏని తక్షణమే రద్దు చేయాలని, అలాగే ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వివిధ విద్యార్థి సంఘాలు గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ జిల్లాలో విజయవంతమైంది. అన్ని ప్రభు త్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ పాటించాయి. విద్యార్థి సంఘాల నాయకులు ఖమ్మంలో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీపై ప్రధాని స్పందించకపోవడంతో బాధాకరమని అన్నారు. కాగా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలం చిమ్మపూడి పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.

– నెట్‌వర్క్

బాధిత కుటుంబాలకు సండ్ర పరామర్శ

వేంసూరు: రాయల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సండ్ర

పెనుబల్లి, జూలై 4: కల్లూరు మండలంలో పలు కుటుంబాలను గురువారం సత్తుపల్లి మాజీఎమ్మెల్యే సండ్ర వెంటకవీరయ్య పరామర్శించారు. కల్లూరు పట్టణానికి చెందిన గంగుల గోపి తండ్రి గంగుల పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సండ్ర కల్లూరులోని మృతుడి గృహానికి వచ్చి పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. కప్పలబంధ గ్రామానికి చెందన కర్నాటి జయబాబు రెడ్డి మాతృమూర్తిని పరామర్శించారు. సండ్ర వెంట నాయకులు లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, కట్ట అర్లప్ప, మేకల కృష్ణ, సీహెచ్ కిరణ్‌కుమార్, సయ్యద్ రవూఫ్, షేక్ కమ్లి, శంకర్‌రావు, బొల్లం వెంకటేశ్వర్లు, గొల్లమందల ప్రసాద్, వెంగళ వెంకటేశ్వరరావు ఉన్నారు.

రాయల కుటుంబాన్ని పరామర్శ

వేంసూరు, జూలై 4: మండలంలోని లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీసర్పంచ్ రాయల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాటాకుల గూడెం గ్రామంలో చల్లారి కృష్ణయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్లు గొర్ల సంజీవరెడ్డి, చల్ల గుండ్ల కృష్ణయ్య, మాధురి, మధు, గుత్తా శ్రీనివాస్, పవన్ ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.

NT-325758

CHANGE OF NAME

★I, TALARI HEPSIBA RANI, R/o. H.No. 5-2-10/3/1-2, SP Office Road, Park Line, Shanthi Nagar, Khammam-507 001. Changed My Name as HEPSIBA RANI KEDASI, W/o. Talari Sumakar.

NT-327677

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్

మామిళ్లగూడెం, జూలై 4: వర్షాలు మొదలైనందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్ల నేపథ్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీవోలతో ఐడీవోసీలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలుగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరులను ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు సంభవిస్తే వార్డు, గ్రామస్థాయిలకు ఒక అధికారిని కేటాయించాలని, ఆ అధికారి ఫోన్ నెంబర్ ఆ గ్రామ ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఔషదాలు కూడా నిల్వ ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వలు, అపరిశుభ్రత వల్ల దోమలు విజృంభించి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రతి గ్రామంలోనూ డ్రెయిన్లను శుభ్రంగా చేయాలని, వీధుల్లో బ్లీచింగ్ చల్లాలని, గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. ఫీవర్ సర్వే చేసి వైద్య శిబిరాలు కూడా నిర్వహించాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ సర్వేను ఈనెల 10లోగా పూర్తి చేయాలన్నారు. ఉన్నతాధికారులు సన్యాసయ్య, వినోద్, హరికిషన్, డాక్టర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

నేడు హెచ్ఎంలతో కలెక్టర్ సమావేశం

విద్యార్థుల హాజరు, టెన్త్ ఫలితాలే అజెండా

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 4: పాఠశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటి వరకు స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీల పదోన్నతులు, బదిలీలతోనే ఉపాధ్యాయులు మునిగిపోయారు. పాఠశాలలు తెరుచుకొని నెల రోజులు అవుతున్నా చాలా స్కూళ్లలో పూర్తిస్థాయిలో పాఠాలు మొదలుకాలేదు. జూన్ నెల చివరలో పలువురు టీచర్లు ఉద్యోగవిరమణ చేశారు. వీరితోపాటు చాలా ఖాళీలు ఉన్నాయి. జిల్లాలో 21 మండలాలుండగా ఇద్దరంటే ఇద్దరే రెగ్యులర్ ఎంఈవోలు ఉన్నారు. వీటన్నింటి నేపథ్యంలో బోధన కుంటుపడకుండా ఉండేందుకు, విద్యాసంవత్సరం సజావుగా సాగేందుకు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా విద్యాశాఖాధికారులతో నిర్వహిస్తున్న సమావేశమిది. అయితే, ప్రధానోపాధ్యాయులు పూర్తి సమాచారంతో ఈ సమీక్షకు హాజరుకావాలని డీఈవో సోమశేఖరశర్మ ఆదేశించారు.

విద్యార్థుల హాజరు, టెన్త్ ఫలితాలే అజెండా..

జిల్లాలోని పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల హాజరు, రాబోయే టెన్త్ పరీక్షలే ప్రధాన అజెండాగా శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సమీక్షించనున్నారు. ఒకటి, రెండు మండలాల్లో మాత్రం 80 శాతానికి పైగా హాజరు నమోదవుతోంది. కొన్ని మండలాల్లో 60 శాతం రావడం కూడా గగనమవుతోంది. చాలా మండలాల్లోని గ్రామీణ స్కూళ్లలో విద్యార్థులు తక్కువగా వచ్చినా హాజరుశాతం ఎక్కువగా చూపుతున్నట్లు ఆరోపణలున్నాయి. 'బడిబాట' సమయంలో చాలామంది ఉపాధ్యాయులు ఆ కార్యక్రమానికి హాజరుకాకుండానే హాజరైనట్లు నమోదు చేయించుకున్నారు. చాలా సబ్జెక్టులకు టీచర్లు లేకుండా ఉన్న పాఠశాలలు కూడా ఉన్నాయి. గతంలో సర్దుబాటు పేరుతో తమకు నచ్చిన వారికి ఇష్టారీతిన డిప్యూటేషన్ ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. వీటన్నింటిపైనా కలెక్టర్ దృష్టి సారించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

అనాథ పిల్లలకు రూ.లక్ష ఆర్థిక సాయం

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం చెక్కును అందిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

మామిళ్లగూడెం, జూలై 4: రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులను కోల్పోయి అనాథలుగా మిగిలిన చిన్నారులకు 'జాంబవ వారుసులు' అనే వాట్సప్ గ్రూపు అండగా నిలిచింది. గ్రూపు సభ్యులందరూ తలా కొంత మొత్తాన్ని విరాళంగా అందించారు. వాటన్నింటినీ సేకరించిన గ్రూపు సభ్యులు గురువారం ఆ మొత్తాన్ని అనాథ చిన్నారులకు అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. బోనకల్లు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన నల్లమల కృష్ణంరాజు, స్వర్ణకుమారి దంపతులు, వారి కుటుంబ సభ్యులు నిరుడు ఏప్రిల్‌లో కోదాడలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు. అందరూ ఒకేసారి మృతిచెందడంతో కృష్ణంరాజు, స్వర్ణకుమారి దంపతుల కుమారులు కౌశిక్, కార్తీక్‌లు అనాథలుగా మిగిలారు. ప్రస్తుతం ఆ చిన్నారులు వారి అమ్మమ్మ తాతయ్యలు కంచర్ల నాగేశ్వరరావు, కిష్టమ్మల వద్ద ఉంటున్నారు. అయితే వృద్ధ దంపతులైన వారు.. ఈ చిన్నారులను పోషించలేకపోతున్నారు. విషయం తెలుసుకున్న 'జాంబవ వారసులు' అనే వాట్సప్ గ్రూపు సభ్యులు రూ.55 వేలను సేకరించారు. మధిర ప్రభుత్వ వైద్యశాల సివిల్ సర్జన్ డాక్టర్ ఇసంపల్లి వెంకటేశ్వర్లు మరో రూ.45 వేలను అందించారు. మొత్తం రూ.లక్ష విలువైన చెక్కును ఖమ్మంలో డాక్టర్ ఇసంపల్లి వెంకటేశ్వర్లు సమక్షంలో గురువారం చిన్నారులకు అందజేశారు.

దొడ్డి కొమురయ్యకు నివాళి

పెనుబల్లి: నివాళి అర్పిస్తున్న నాయకులు

వైరా టౌన్: నివాళి అర్పిస్తున్న నాయకులు

ఖమ్మం : కొమరయ్యకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి, జూలై 4: మండలంలోని రామచంద్రాపురంబంజర గ్రామంలో అమరజీవి దొడ్డి కొమరయ్య వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రొంటి రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మామిళ్ల వెంకటేశ్వర్లు, జిల్లా సభ్యుడు గాయం తిరుపతిరావు మాట్లాడారు. రజాకారులు మస్కర్ల తుపాకీ తూటాలకు నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరమరణం పొంది నేటికి 78 ఏళ్లు గడుస్తున్నా ఆయన జ్ఞాపకాలు మాత్రం తెలంగాణ చరిత్రలో నిలిచిపోతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎలగా నరసింహా, బన్నె రాము, బొమ్మకంటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

వైరాటౌన్, జూలై 4: తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని నిర్వహించారు. గురువారం వైరాలోని బోడేపూటి వెంకటేశ్వరరావు భవన్‌లో కొమరయ్య చిత్రపటానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వనమా చిన్న సత్యనారాయణ, నాయకులు పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మల్లెంపాటి రామారావు, కిలారు శ్రీనివాసరావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం/ మామిళ్లగూడెం/ కమాన్‌బజార్, జూలై 4: తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం జరిగిందని వక్తలు గుర్తుచేశారు. వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా సభలు నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కొమరయ్య జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేందుకు గత ఏడాది ఏప్రిల్ 2న అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ మరుసటి రోజే హైదరాబాద్ రవీంద్రభారతిలో జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించిందని గుర్తుచేశారు. కాగా కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన

సత్తుపల్లి టౌన్, జూలై 4: బొగ్గు బ్లాక్ వేలాన్ని ఆపాలని శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ పిలుపు నిచ్చారు. గురువారం సత్తుపల్లిలోని అమరువీరుల స్థూపం వద్ద బొగ్గు బ్లాక్ వేలాన్ని నిలిపివేయాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్రమోదీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తమ విధానాలను కొనసాగిస్తూ బొగ్గు బ్లాక్‌ల వేలం వేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో 60 బొగ్గుబ్లాక్‌లు వేలానికి పెట్టారని, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. టీ యేబు, నిమ్మటూరి రామకృష్ణ, కోలేటి వెంకటేశ్వరరావు, ప్రభాకర్, వెంకటేశ్వర, కృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

చింతకాని, జూలై 4: ప్రభాకర్ కుటుంబానికి ప్రభుత్వం సత్వరమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ (మాస్‌లైన్) జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్ కుటుంబ సభ్యులను గురువారం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారం రోజులుగా తన భూమిలో అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్‌అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవుల వెంకటేశ్వర్లు, అశోక్, కోలేటి నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి ఝాన్సీ తదిరతులున్నారు.

ఆశ్రమ పాఠశాలలో వనమహోత్సవం

మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

కారేపల్లి, జూలై 4: మండలంలోని ఉసిరికాయలపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈసందర్భంగా హెచ్ఎం బీ నామానాయక్ మాట్లాడుతూ సీతారాంపురం నర్సరీ నుంచి పూలు, పండ్ల మొక్కలను తీసుకువచ్చి నాటామన్నారు. నాగేశ్వరరావు, సత్యనారాయణ, జయరమణి, కిషోర్‌రెడ్డి, భావ్‌చంద్, సింగ్యా, రవి, వెంకన్న, రమేశ్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఆక్సిజన్ సిలిండర్ వితరణ

ఎర్రుపాలెం, జూలై 4: మండల పరిధిలోని జమలాపురం ఆరోగ్య ఉపకేంద్రానికి కండ్రిక గ్రామానికి చెందిన సామునూరు సీతారామరాజు, కృష్ణార్జునరాజు గురువారం రూ.15 వేలు విలువ చేసే ఆక్సిజన్ సిలిండర్, సీలింగ్ ఫ్యాన్‌ను వితరణగా అందజేశారు. హెల్త్‌అసిస్టెంట్ శాయిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ కుమారి, అంగన్‌వాడీ టీచర్ అంతోనమ్మ, ఆశ కార్యకర్తలు సునీత, పార్వతి, నాగమణి పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చిరస్మరణీయుడు 'చావా'

తిరుమలాయపాలెం, జూలై 4: మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన చావా వెంకటేశ్వరరావు పేదల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. గురువారం జరిగిన చావా వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా చావా వెంకటేశ్వరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, డీసీసీబీ డైరెక్టర్ చావా వెంకటేశ్వరావు, మౌలాన, బత్తుల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసాపై భిన్నాభిప్రాయాలు

మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ రామ్‌బ్రహ్మం

కూసుమంచి (నేలకొండపల్లి), జూలై 4: మండలంలోని మంద్రాజుపల్లి, రామచంద్రాపురం, బోదులబండ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలో రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ కోసం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో చైర్మన్లు తోట వెంకటరావు, గుండవల్లి రాంబ్రహ్మం, అనంతుల కాశయ్య అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో రైతుల అభిప్రాయాలు సేకరించారు. డిప్యూటీ రిజిస్ట్రార్ నీరజ, వ్యవసాయశాఖాధికారి అరుణకుమారి, సీఈఓలు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ

ఖమ్మం రూరల్, జూలై 4: మండలంలోని యం వెంకటయపాలెం గ్రామంలోని ఉన్నత పాఠశాలకు కూసుమంచి మండలంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గుండా రవిందర్‌రెడ్డి తన తండ్రి భద్రారెడ్డి జ్ఞాపకార్థం బీరువాను గురువారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

మాజీ సీఎం రోశయ్య జయంతి

మధిర, జూలై 4: మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతిని గురువారం మధిర పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు నిర్వహించారు. వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

అడిషనల్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంఏ రవూఫ్

ఖమ్మం రూరల్, జూలై 4: మండలంలోని రూరల్ పోలీస్‌స్టేషన్ అడిషనల్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంఏ రవూఫ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రవూఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అనంతరం రూరల్ సీపీ తిరుపతి రెడ్డి, సీఐ రాజిరెడ్డిను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

పచ్చిరొట్ట భూమికి బలం

కూసుమంచి, జూలై 4: రైతులకు పచ్చిరొట్ట ఎరువులతో భూసారం పెరుగుతుందని వ్యవసాయశాఖ అధికారి రామడుగు వాణి అన్నారు. మండలంలోని నాయకన్‌గూడెంలో క్షేత్రస్థాయిలో రైతులు వేసిన పచ్చిరొట్ట పైరులను పరిశీలించారు. అనంతరం రైతులకు పచ్చిరొట్టపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో నిఖిల రైతులు పాల్గొన్నారు.

మొక్కలను పరిశీలించిన అధికారులు

మొక్కలను పరిశీలిస్తున్న ఈజీఎస్ అధికారులు

పెనుబల్లి, జూలై 4: వనమహోత్సవంలో భాగంగా మండలంలోని తాళ్లపెంటలో నాటిన మొక్కలను గ్రామీణ ఉపాధిహామీ పథకం ఏపీడీ వెంకటపతిరాజు, ఈజీఎస్ అధికారులు గురువారం పరిశీలించారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో విజయ్, టీఏ జావీద్, పంచాయతీ కార్యదర్శి శారద, ఎఫ్ఏ కోలేటి శ్రీను, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

మేకలతండాలో వాటర్ ప్లాంట్

కారేపల్లి, జూలై 4: తోటకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మేకలతండాలో మినరల్ వాటర్ వాటర్‌ప్లాంట్ పనులను ఫౌండేషన్ చైర్మన్ తోటకూరి పిచ్చయ్య గురువారం ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటికే కారేపల్లి, రేగులగూడెం, గంగారంతండా, గేటుకారేపల్లి గ్రామాల్లో ఉచితంగా మినరల్ వాటర్ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెగ్గలం పుల్లాచారి, ఆంగోతు మత్రు, శంకర్, శ్రీరాములు, బాషా, కనుమ నాగరాజు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి రూ.20వేలు వితరణ

మధిర, జూలై 4: మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థి, క్రీడాకారుడు పీట్ల గోపికి సీవీఆర్ చిట్స్ అధినేత చెరుకూరి వెంకటేశ్వరరావు రూ.20 వేలు వితరణగా అందజేశారు. మురళీ స్థానికులు చలవాది రామకృష్ణ, జల్ల కృష్ణారావు, డాక్టర్ చారి, పొదిలి మురళీ, మేడికొండ కిరణ్, వేల్పుల బుజ్జి, ఇబ్రహీం ఆర్థిక సహకారం అందజేశారు. ప్రస్తుతం నర్వాల్ కబడ్డీ అకాడమీ హర్యానాలో శిక్షణ తీసుకునేందుకు నెలకు రూ.8 వేలు చొప్పున 5 సంవత్సరాల పాటు శిక్షణ తీసుకోవాల్సి ఉంది. చెరుకూరి వెంకటేశ్వరరావు రూ.20 వేలను విరాళంగా అందజేశారు. జడ్పీహెచ్ఎస్ మడుపల్లి హెచ్ఎం తోట నరసింహారావు, ఉపాధ్యాయులు గోపిని అభినందించారు.

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినులు

కూసుమంచి (నేలకొండపల్లి), జూలై 4: కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన ఇద్దరు విద్యార్థినులు బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించారు. కూసుమంచికి చెందిన తంగెళ్ల మహాలక్ష్మి, పాసిని శ్రీజ సీటు సాధించడంపై ఎంఈవో బీ.వీ.రామాచారి, ప్రధానోపాధ్యాయుడు రాయల వీరస్వామి, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు విద్యార్థులను అభినందించారు. నేలకొండపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన గోరింట్ల రాకేశ్‌కు ట్రిపుల్ ఐటీలో సాటు సాధించారు. విద్యార్థికి సీటు రావడంపై హెచ్ఎం చలపతిరావు ఉపాధ్యాయులు హర్షం ప్రకటించారు.

విద్యార్థినికి సన్మానం

ఎర్రుపాలెం, జూలై 4: మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బహదూర్‌ఖాన్ కుమార్తె ఆరోపతస్లీమ్ ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించింది. విద్యార్థినిని మండల నాయకులు సన్మానించారు. కోట లోకేష్, గద్దల శ్రీనివాసరావు, మేకల రమేష్ పాల్గొన్నారు.

ట్రిబుల్‌ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

సత్తుపల్లిటౌన్, జూలై 4: సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు ట్రిబుల్‌ఐటీ బాసరలో సీటు సాధించడంతో గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ దంపతులు హెచ్ఎం, విద్యార్థులను సత్కరించారు. కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తేజ, ఆడసర్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థి అభినయశ్రీ, బిల్లుపాడు ఉన్నత పాఠశాల విద్యార్థి కొలిపాక కోటేశ్వరి, కల్లూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కంచు భవిష్, కల్లూరు బాలికల పాఠశాల విద్యార్థి సుమయ, ఇఫత్‌లకు రూ.5